ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.12.2024 సమయం .18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కృత్రిమ మేధస్సు అనుసంధానంతో కొత్త ఆన్లైన్ బిల్డింగ్ నిర్మాణాల ఆమోదం , లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్ వేర్ "బిల్డ్ నౌ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభించారు.
2. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో దివ్యాంగులకు పెన్షన్ పెంచడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకుంటామని మంత్రి అనసూయ సీతక్క చెప్పారు.
3. రాష్ట్రంలో తొలి విడతలో 4 లక్షల 50 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చే స్తుందని రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
4. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులపై హైదరాబాద్ లో కేసు నమోదైంది.

**ఆన్లైన్ బిల్డింగ్ అప్రూవల్**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కృత్రిమ మేధ అనుసంధానంతో కొత్త ఆన్లైన్ బిల్డింగ్ నిర్మాణ ఆమోదం, లేఅవుట్ ఆమోదం సాఫ్ట్ వేర్ "బిల్డ్ నౌ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడీ ఈ సాయంత్రం ప్రారంభించారు. ఈ కొత్త ఆన్లైన్ బిల్డింగ్ అప్రూవల్ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నుండి అమల్లోకి రానున్నది. పురపాలక పట్టణ అభివృది శాఖ విభాగం పరిధిలో 5827 కోట్ల రూపాయల తో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను కూడా వర్చువల్ గా ముఖ్యమంత్రి

ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన పలు అభివృద్ధి పనుల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో HCITI ఫేజ్-1లో 3446 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఇప్పటికే ఈ పనులకు ప్రభుత్వం పరిపాలన ఆమోదం చేసింది. హైదరాబాద్ లో రహదారులు , జంక్షన్ల సుందరీకరణకు 150 కోట్ల రూపాయల పనులకు కూడా శంకుస్థాపన చేసారు. GHMC పరిధి లో వరద నీరు నిలవకుండా వర్షపు నీటి సంరక్షణ, వరద నీటిని నియంత్రించే పనులకు 17 కోట్ల రూపాయల అంచనాతో చేపట్టే పనులను కూడా ప్రారంభించారు. హైదరాబాద్ జల మండలి అధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు.

<u>పిఎస్</u>

**CM:**

తెలంగాణ ఎదుగుదల కోసం కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తున్న ప్రయత్నాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తాము అధికారం చేపట్టి సంవత్సరం పూర్తైన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలన చేసిన 7 లక్షల కోట్ల రూపాయలకు పైగా అప్పుల భారంతో తాము రాష్ట్ర పాలన చేపట్టామని ముఖ్యమంత్రి వివరించారు. సాకులు చెప్పడానికి బదులు తమ ప్రభుత్వం రుణాలు, కేటాయింపులు, రాబడి పెంపుదల, చెల్లింపుల నిర్వహణపై దృష్టి సారించిందని, అన్ని రంగాల్లో గట్టి అభివృద్ధి లక్ష్యంతో ముందుకు వెళుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు.

PN

DISABLE

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సం0దర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రధాన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ, శిశు సంక్షేమ శాఖ &పంచాయితి రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై మాట్లాడారు. వైకల్యంతో బాధపడకుండా ఆత్మ స్థైర్యంతో ప్రపంచాన్ని జయించిన దివ్యాంగులు

మానవాళికి ఆదర్శం అన్నారు. కేంద్రం పెన్షన్ నీ 300 ల నుండి 3 వేల రూపాయల కు పెంచాలి అన్నారు. కేంద్రం లోఅధికారం లో ఉన్న NDA ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో దివ్యాంగులకు పెన్షన్ పెంచడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకుంటామని మంత్రి అనసూయ సీతక్క చెప్పారు . ఇప్పటికే జాబ్ పోర్టల్ కూడా ప్రారంభించామని రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా వికలాంగుల సంక్షేమం లో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని మంత్రి తెలిపారు. వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

PN

DIVAYANGS:

ఈరోజు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ కొత్త ఢిల్లీలో ఈరోజు దేశ వ్యాప్తంగా దివ్యాంగులకు ప్రయోజనం కలిగించే 16 కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సమ్మిళిత సమాజ సాధన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని అన్నారు.

NSD

**PREZ AWARDS**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కొత్త ఢిల్లీలో 33 మంది ఆదర్శప్రాయమైన వ్యక్తులు , సంస్థలకు దివ్యాంగుల సాధికారత జాతీయ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగిస్తూ... నేటి అవార్డు గ్రహీతలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, వారిని అనుకరించడం ద్వారా ఇతర వ్యక్తులు , సంస్థలు దివ్యాంగుల సాధికారత దిశగా ముందుకు సాగవచ్చని రాష్ట్రపతి తెలిపారు.

NSD

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తా రని, రాష్ట్రంలో తొలి విడతలో 4 లక్షల 50 వేల మందికి ఇళ్లను మంజూరు చే స్తారని రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈరోజు జూలూరుపాడు మండలంలో సుమారు 3 కోట్ల 60 లక్షల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. . దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ లో 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని అన్నారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

అశ్వాపురం మండలం , గొందిగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను ఈరోజు రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తనిఖీ చేశారు. విద్యార్థుల డార్మెటరీ, వంటశాలను పరిశీలించారు. బియ్యం , కూరగాయలు, పండ్ల విషయంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**తుమ్మల నాగేశ్వరరావు**

కూరగాయలను పండించే రైతులే నేరుగా వచ్చి రైతు బజార్ లో అమ్ముకునేలా తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వ్యవసాయ మార్కెట్ లో 50 లక్షల

రూపాయల అంచనా వ్యయంతో చేపట్టే షెడ్లు , ప్లాట్ ఫామ్ ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ... ఖమ్మం పట్టణానికి చుట్టు ప్రక్కల కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్ కు వచ్చి తమ పంటను అమ్ముకోవడం వల్ల వినియోగదారులకు, రైతులకు లాభం చేకూరుతుందన్నారు.

పిటిసి, ఖమ్మం

**BJP NVSS PRABHAKAR**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి సాధించిందని విజయోత్సవాలు చేసుకుంటోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. ఈరోజు ఆయన హైదరాబాద్ లో పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..... ఆరు అబద్దాలు, 66 మోసాలతో తమ పార్టీ వేసిన చార్జిషీట్ పై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సబ్ ప్లాన్ ను ముఖ్యమంత్రి నిర్వీర్యం చేస్తుంటే ఉప ముఖ్యమంత్రి మౌనంగా ఉన్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ పార్టీ తన విధానాన్ని స్పష్టం చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఏడాది సబ్ ప్లాన్ అమలు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు.

ఎస్డిపి

**<u>HARISH:</u>**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు, తదితరులపై ఈరోజు కేసు నమోదు కావడంతో తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తిరిగింది. చక్రధర్ గౌడ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈరోజు హైదరాబాద్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో హరీష్ రావు, తదితరులపై కేసు నమోదు చేశారు. చక్రధర్ గౌడ్ ఫార్మర్స్ ఫస్ట్ పౌండేషన్ కు వ్యవస్థాపకుడిగా ఉన్నారు. తాను వేధింపులకు, బెదిరింపులకు, చట్ట వ్యతిరేక ఫోన్ ట్యాపింగ్ కు గురయ్యాయనని ఆరోపించారు.

**PN**

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, ఎర్రబెల్లిగూడెంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తనిఖీ చేసారు. పిల్లలకు అందిస్తున్న డైట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పౌష్టిక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని , పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , అంగన్వాడి కేంద్రంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

పిటిసి, మహబూబాబాద్

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్**

దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈరోజు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి కలెక్టరేట్ లో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జిల్లాలోని దివ్యాంగులకు ప్రయోజనం కలిగించే 48 వేల 446 ధ్రువీకరణ పత్రాలను అందజేశామని , వారికి వివిధ రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**SC:**

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణకు ఉద్దేశించిన ఏకసభ్య సంఘం రేపటి నుంచి జిల్లా వారి పర్యటన చేపడుతుంది. తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఈ బృందం తన పర్యటనను సంగారెడ్డి నుంచి ప్రారంభిస్తుంది. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి అన్ని అంశాలను ఈ సంఘం క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు, సలహాలు, పిర్యాధులను స్వీకరిస్తుంది. అనంతరం తమ అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని డాక్టర్ అక్తర్ తెలిపారు.

PN

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd DEC, 2024**
**SDP:HR (Released at 16:48) PAGE NO: 01**

**AMRUT:** UNion minister of housing and urban affairs Manohar Lal said l2 cities are covered under AMRUT scheme and those are Adilabad, Greater Hyderabad Municipal Corporation, Karimnagar, Khammam, Mahbubnagar, Miryalaguda, Nalgonda, Nizamabad, Ramagundam, Siddipet, Suryapet and Warangal districts. In a written reply to a question in Rajya Sabha today, the minister said, 66 projects were taken up including 27 water supply projects worth 1,424.09 crore rupees, four sewerage/Septage Management projects worth 203.3 crore rupees and 35 Green Spaces & Park projects worth.35.69 crore rupees. He said all the projects have been completed. PIB 8

**DCA:** Telangana Drug Control Administration (DCA) based on credible information, raided the premises of a quack and seized different medicines including steroids. The quack, Banothu Srinu was practicing medicine without proper qualifications at his clinic named Anjali Clinic. During the raid, 17 varieties of medicines, including antibiotics, steroids, antifungal drugs, analgesics etc., were found stocked at the premises without a drug licence. Officials seized stock worth a total of 20,500 rupees, said director general, DCA, Kamalasan Reddy. PN 7

**SC:** A One-man commission established to study the sub-categorization of Scheduled Castes (SCs) will begin its district tour from tomrrow. The commission, led by Dr. Shameem Akhtar, a retired judge of the Telangana High Court, will commence its visit from Sangareddy district. During this tour, the commission aims to thoroughly examine all aspects related to the sub-classification and will consider grievances presented to them. Dr. Akhtar emphasized that they will compile a report for the government based on their findings and the representations received during their visits. PN 8

**HARISH:** The phone tapping case in Telangana took a dramatic turn with the police booking former minister T. Harish Rao and others today. A case against the Bharat Rashtra Samithi (BRS) leader and others was registered at Panjagutta Police Station in Hyderabad on a complaint by Chakradhar Goud, a real estate businessman. The complainant, who is also the founder of Farmers First Foundation, alleged harassment, threats, and unlawful phone surveillance. PN 6

**ALL INDIA RADIO : HYDERABAD**

**ISRO:** The Indian Space Research Organisation, ISRO will launch the PSLV-C59/Proba 3 mission tomorrow at 4.08 pm from the Satish Dhawan Space Centre in Sriharikota in Andhra Pradesh. PSLV C59 will launch Proba 3 satellites of the European Space Agency into the highly elliptical orbit. The satellites will study the Sun's Corona, its surrounding atmosphere, space weather and solar wind. NSD 5

**PREZ-AWARD**: President Droupadi Murmu today conferred the National Awards for the Empowerment of Persons with Disabilities to 33 exemplary individuals and institutions on the International Day of Persons with Disabilities 2024 in New Delhi. Addressing the gathering at the event, President Murmu said that today's award winners are being recognized as role models in front of the society. She added that by emulating them other individuals and institutions can move forward towards empowerment of Divyangjan. The President said promoting entrepreneurship among disabled people, developing their skills, providing them with employment, offering preference in purchasing their products, and providing marketing facilities will enhance their leadership capabilities. President Murmu stressed that by following their example, other individuals and institutions can move forward in the direction of empowering persons with disabilities. NSD12

**SCR:** South Central Railway (SCR) has announced the operation of several special trains for the convenience of pilgrims travelling to Sabarimala. These trains will originate from various stations including Secunderabad, Hyderabad, Kacheguda, Kakinada, Tirupati, and Nanded, with stops at multiple en-route. In light of safety concerns, SCR has issued a strict advisory to passengers, urging them to refrain from lighting camphor, performing Aarti, or using matchsticks and incense sticks inside train coaches. Violators will face imprisonment of up to three years, a fine, or both a SCR statement said today. PN 8

**DAY:** On the occasion of International Day of Persons with Disabilities, Chief Minister Revanth Reddy highlighted the importance of fostering equal opportunities for differently-abled individuals. The Chief Minister highlighted the resilience and determination of differently-abled individuals who overcome challenges and move forward with courage. He said it is our collective responsibility to support and empower them to achieve their full potential. PN6

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd DEC, 2024**

**DIVYANGJANS:**On the occasion of the International Day of Persons with Disabilities 2024, Social Justice and Empowerment Minister Dr. Virendra Kumar today launched sixteen initiatives in New Delhi to empower Divyangjans across the nation. Addressing the gathering, the Minister emphasized that the event reflects the Government's unwavering dedication to creating an inclusive society. He added that through these initiatives the government aims to ensure equal opportunities, accessibility, and empowerment for every Divyangjan. NSD 7

**CM:** Chief minister Revanth Reddy called upon people to join the #PrajaPalana efforts to achieve #TelanganaRising. On completion of one year in the Government Chief Minister said he took over the governance of the State with a debt burden of over 7,00,000 crore rupees from the previous regime. He said instead of making excuses, his government started rigorous work on fiscal planning with pragmatism on debt, allocations, revenue enhancements & payments management. On welfare promises, he said without compromising on interests of any stakeholder the government is building a strong development vision for all sectors and regions and delivering great results. PN9

**SINGARENI:** Singareni Collieries Company Limited (SCCL) Chairman and Managing Director Balram has ordered the production and transportation of 2.5 lakh tonnes of coal per day to ensure adequate supply of coal to the thermal power plants under contract with Singareni. The chairman held a review meeting with area General Managers of all the coal belts through virtual mode today, he asked them to tighten their belts and work towards achieving the target. He asked the senior officials to ensure that machines were used for at least 18-hours a day. He also asked the officials concerned to take steps to start production in the new projects at VK open cast coal mines in Kothagudem and Rompedu Open Cast in Yellandu in the next three months. PN 10

**TASA:** As a prelude to the Army Day Parade 2025, the Military Hospital, Secunderabad, under the aegis of HQ Telangana and Andhra Sub Area (TASA) & HQ Dakshin Bharat Area, organised a blood donation drive today. The theme of the drive was "Donate Blood—Save a Life." The camp was inaugurated by Major General Ajay Mishra, General Officer Commanding, HQ Telangana and Andhra Sub Area. The drive saw volunteer participation by serving personally and addressing the myths about blood donation. PN 7

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 3rd DEC, 2024**

**SDP:HR (Released at 17:44) PAGE NO: 04**

**AGNIVEERS:** The passing out parade of the fourth batch of Agniveers took place at Artillery Centre in Hyderabad today. The event was a milestone where more than 2600 Agniveers have been absorbed into the Regiment of Artillery as Gunners. Major General Punit Mehta reviewed the parade. The parade along with the parents was attended by various military and civilian dignitaries. The reviewing officer Major General Punit Mehta in his address to Agniveers conveyed that a new chapter has begun in the history of Indian Army. PN 7

**HEADLINES**

1. Chief minister Revanth Reddy called upon people to join the #PrajaPalana efforts to achieve #TelanganaRising.
2. President Droupadi Murmu says by emulating the disabled achievers, other individuals and institutions can move forward towards empowerment of Divyangjan
3. Hyderabad police books a case against former minister T. Harish Rao and others in phone tapping case.
4. The passing out parade of the fourth batch of Agniveers took place at Artillery Centre in Hyderabad today.

**ORDER**

CM – PREZ AWARDS – DIVYANGANS – DAY – HARISH – ISRO -

**BREAK**

SINGARENI – SC – AGNIVEERS – TASA – AMRUT – DCA – SCR – OTHER ITEMS IF ANY….